విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 18, అక్టోబర్ 2024

మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతోంది

విశాలాంధ్ర - నంద్యాల : దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతోందని ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. ఆస్ట్రేలియా మెల్ బోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ ఉభయ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ జనాభా, శాస్త్రీయ ఆధారం, పారిశ్రామిక బలంతో పాటు స్వాభావిక సృజనాత్మకత, శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశం, ఆస్ట్రేలియా సాంకేతిక, శాస్త్రీయ, శక్తి నైపుణ్యాలను జోడించినప్పుడు మానవాళి ప్రయోజనం కోసం భారత్ ఆవిష్కరణలను రూపొందించడంలో సహాయ పడతాయన్నారు. ఆస్ట్రేలియా, భారతదేశం కేవలం హిందూ మహా సముద్రం ద్వారా మాత్రమే కాకుండా, భారతీయ ప్రవాసులతో కలిసి ఉన్నాయని, భారతదేశం, ఆస్ట్రేలియా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడా ఈవెంట్‌లలో ఒకటిగా ఉన్న క్రికెట్ ద్వారా మా సంబంధం మరింత బలపడిందని ఆస్ట్రేలియా పార్లమెంట్ ఉభయ సభలనుద్దేసించి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు. రెండు దేశాల సంస్థలు, ప్రజలు, సంస్కృతి, చరిత్ర సంప్రదాయాలు కొత్త ప్రపంచ క్రమాన్ని రూపొందిస్తాయని తాను ఖచ్చితంగా నమ్ముతున్నానన్నారు.

పతనమైన ధర.. రైతన్నకు శోకం

● తెగుళ్లతో దెబ్బతిన్న పంట ● కూలీ ఖర్చులు కూడా రాని వైనం ● మిరప పంటను తొలగిస్తున్న రైతులు

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆరు గాలం కష్టించి, శ్రమించే రైతులు అతివృష్టి, అనావృష్టి లేదంటే రేటు బాగోలేదనే కారణాలతో నష్ట పోతూనే ఉన్నారు. ఒకసారి ప్రకృతి ప్రకోపిస్తే, మరోసారి ధరలు పరిహాసం చేసి, మరోసారి పొలాలు వైరస్ తెగుళ్ల బారిన పడి ఏటా ఆందోళన చెందుతూనే ఉన్నారు. నియోజక వర్గంలో పచ్చి మిరప సాగు చేసిన రైతుల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారింది. చాగలమర్రి మండ లంలో సుమారు 150 ఎకరాలలో మిర్చి పంట సాగు చేస్తున్నారు. పంట ధర చూచి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పచ్చిమిర్చి కిలో రూ.10లు మాత్రమే ధర పలుకుతుండటంతో రైతులు పంట పొలాల్లోనే వదిలేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటల కోసం దున్నేస్తున్నారు. ఆళ్లగడ్డ నియోజక వర్గంలో దాదాపు వెయ్యి ఎకరాల్లోపచ్చి మిర్చి సాగు చేశారు. ధరలేక ఇబ్బందులు పడుతున్నారు.

గిట్టుబాటు కావడం లేదు - ఈశ్వర్రెడ్డి, రైతు, కొత్తపల్లె గ్రామం : మిరపకు మార్కెట్ లో ధర లేకపోయా. రెండు ఎకరాల్లో మిరప సాగు చేశా. ఎకరాకు రూ.90 వేలు పెట్టుబడి పెట్టా, పంట కోతకు వచ్చే సమయంలో ధర పడిపోయింది. వచ్చిన మిరప సంపాదన కూలీలకు రవాణా ఖర్చులకే సరి పోతున్నది. ఆలమూరు నుంచి వ్యాపారులు వచ్చి మిరపను కొను గోలు చేస్తారు. వారు చెప్పిన ధరకే ఇవ్వాల్సి వస్తోంది. దీంతో పెట్టిన పెట్టుబడి రావడం లేదు.

రెండెకరాల్లో దున్నేశాను - గోపాల్, రైతు, డి.వనిపెంట : రెండెకరాల్లో పచ్చిమిర్చి సాగు చేశాను. పంట దిగుబడి బాగా వచ్చింది. కానీ 50 కేజీల పచ్చిమిర్చి ధర రూ.750లకు కొనుగోలు చేయడం లేదు. మిర్చి కోత కోస్తే కూలి ఖర్చులు కూడా రావడం లేదని ట్రాక్టరుతో దున్నేశాను.

గిరిజనుల ఇళ్ల స్థలాల కోసం ఉద్యమిస్తాం : సీపీఐ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: మండల కేంద్రంలో ఉన్న 80 బన్నూరు, సిద్దేశ్వరం గ్రామ గిరిజనుల పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని. గిరిజనుల ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో వారిని చులకన భావంతో చూస్తున్నారన్నారు. అర సేంట్ స్థలంలో మూడు కుటుంబాలు జీవనం ఎలా చేస్తారని న్యాయమేనా అని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ప్రశ్నించారు. గురువారం సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగతంలో గిరిజనులకు జగనన్న కాలనీలో స్థలాలు గృహాలు కేటాయించాలని కోరినా వీరిని తక్కువ చూపుతో చూసి ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వలేదన్నారు. జూపాడు బంగ్లా గ్రామ కేంద్రంలో ప్రభుత్వ భూములు ఉన్నాయని చాబోలు 80 బన్నూర్, సిద్దేశ్వరం తదితర గ్రామాల దళిత గిరిజనులకు ఇళ్ల స్థలాలకై ఐదు ఎకరాల పొలాన్ని ప్రభుత్వం ఎస్ఎస్సి ఫారంలో కేటాయించాలన్నారు. లేనిపక్షంలో సీపీఐ గిరిజనులకు స్థలాన్ని చూపిస్తామన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ నుండి తహశీల్దార్ వరకు అందరికీ వినతి పత్రాలు సమర్పించి తమగోడు విన్నవించామని అయినా స్పందిం చడం లేదన్నారు. రాజకీయాల అడ్డుపెట్టుకొని ఎకరాల భూములను అక్రమంగా సంపాదిస్తున్న ఈ పరిస్థితుల్లో ఉండేందుకు గూడు లేని పరిస్థితులో గిరిజన కుటుంబాలు ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పుల్లన్న, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర- పాణ్యం : వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శ నీయమని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లాయర్ బాబు అన్నారు. మండల కేంద్రంలో గల వాల్మీకి దేవాలయం నందు టిడిపి కార్యాలయం నందు తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయం నందు ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి మండల అధికారులు, టిడిపి నాయకులు, వాల్మీకి సోదరులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పిన్నాపురం శీను, నాయుడు ఆధ్వర్యంలో వాల్మీకి సోదరులు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గుజ్జల సుబ్బయ్య, మురారి రాజు, లాయర్ విజయ్, ఎల్ల కిట్టు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: మండల వ్యాప్తంగా వాల్మీకి జయంతి వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని కొలిమిగుండ్ల, మీర్జాపురం, బందార్లపల్లి, బెలుం, నాయనపల్లి, గోరుమాని పల్లి తదితర గ్రామాల పరిధిలోని వాల్మీకులు జయంతి వేడుకలను జరుపుకున్నారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు నరసింహులు, ప్రసాద్ మాజీ ఎంపీపీ రామాంజి, పెద్ద నాయుడు, గుజ్జుల పెద్దయ్య, పవన్ గోపాల్, భూపాల్, శ్రీరాములు, దస్తగిరి పాల్గొన్నారు.

అవుకు: మండలంలోని సింగనపల్లి గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సంఘం నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎర్రోళ్ల జయ రాముడు, సుదర్శన్, బాల సంటి,ప్రసాద్, కొండాపురం రమణ, అంకాలు గారి గురప్ప, నాగన్న,పెద్ద పుల్లయ్య, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : పట్టణ వెంగాళ రెడ్డి నగర్‌లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ మారూఫ్ ఆసియా, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, వెంగళ రెడ్డి నగర్‌లో వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ మారూఫ్ ఆసియా, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మారూఫ్ ఆసియా, కమిషనర్ రమేష్ బాబు కౌన్సిలర్ హరి ప్రసాద్ వాల్మీకి మున్సిపల్ సిబ్బంది, వెంగళ రెడ్డి నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్యాపిలి: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో నిర్వహించే పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిధులు ఎమ్మెల్యే కోట్ల జయసుధ ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. కోట్ల తనయుడు కోట్ల రాఘవేందర్ రెడ్డి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి యాదవ్, బూరుగల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు: వాల్మీకి మహర్షి ఆశయాలను ఆచరిద్దామని డా.ఎం.ఎఫ్ ఇమ్మానియేల్ అన్నారు. సంస్కృత, సాహిత్యంలో ఆదికవి, రామాయణ మహా కావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి వాల్మీకి మహర్షి జయంతి వేడుకల కార్యక్రమవం గురువారము స్థానిక లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

నంద్యాల : వాల్మీకి రచించిన రామాయణ మహా కావ్యాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మహాకవి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ముస్తఫా అహ్మద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బనగానపల్లె: బనగానపల్లె శాఖ గ్రంధాలయం నందు గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహ్మద్ పర్యవేక్షణలో వాల్మీకి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.శ్రీరాములు హాజరయ్యారు. గ్రంథాలయ పాఠకులు ఎస్.విజయభాస్కర్ రెడ్డి, జీవీ శివరామిరెడ్డి, యాగంటయ్య, ఎం చంద్రశేఖర్ రెడ్డి, పిఎండి షరీఫ్, సుబ్బన్న పాల్గొన్నారు.

మిడుతూరు: రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి అని టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మిడుతూరుతోపాటు పీరుసాహెబ్ పేట, సుంకేసుల, జలకనూరు తదితర గ్రామాల్లో వాల్మీకి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా వాల్మీకులు నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. సుంకేసుల గ్రామంలో పండితులు మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన మిడుతూరులో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి వాల్మీకి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు గట్టు రవికుమార్, తిరుపతయ్య, మాజీ ఎంపిటిసి నారాయణ, మురళి, మధు , కిష్టమ్మ గారి రవి, పాలమరి శ్రీనివాసులు, పీరుసాహెబ్ పేట, గ్రామంలో మధు నాయుడు, పిక్కిలి వెంకట నాయుడు, వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో వాల్మీకి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఆళ్లగడ్డ : శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎద్దుల పాపమ్మ కాలేజీ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి బలిజ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆళ్లగడ్డ బలిజ సంఘం నాయకులు నల్లగట్ల బాలుడు, డాక్టర్ ఎంవి ప్రసాద్, మైలేరి మల్లయ్య, సిద్ది సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ బలిజ సంఘీయులు ఐకమత్యంతో రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్జి గారి నరసింహుడు, రాందాసు, వెంకటస్వామి, వెంకటసుబ్బయ్య, మద్దిలేటి, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, వీరయ్య, పాంపల్లి శ్రీకాంత్, బాల స్వామి, నవీన్ ,బాలయ్య, ఈశ్వరయ్య, ఏరువ కృష్ణమూర్తి, వెంకట చంద్రుడు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులకు శాశ్వత పరిష్కారం చూపాలి : సీపీఐ

విశాలాంధ్ర - నందికొట్కూరు : గత నాలుగు రోజుల నుంచి కురిసిన భారీ వర్షాల కారణంతో మెట్ట భూమి పంట పొలాలోని వర్షపు నీరు మారుతి నగర్, హాజీ నగర్ కాలనీలలో చేరింది. వేకువ జామున నాలుగు అడుగుల మేరా నీరు ప్రవహించిందని, భారీవర్షాల వల్ల కాలని వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆయా కాలనీలలో వర్షపు నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా నాయకులు రఘురామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని మారుతి నగర్, హాజీ నగర్‌లలో సిపిఐ నాయకులు పర్యటించి కాలని వాసులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి భారీ వర్షాలు కురిసినప్పుడల్లా కాలనీలలో భారీ వర్షపు నీరుచేరుతుందని సమస్యను పరిష్కరించాలన్నారు. సీపీఐ తరుపున అనేక రూపాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రజా ప్రతినిధులు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం సబబు కాదన్నారు. వర్షపు నీరులో విష పురుగులు సంచరించటం వల్ల ప్రజల రాకపోకలకు, వృద్ధులు, విద్యా ర్థులు ప్రాణ భయంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నియో జకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పట్టణ పుంపాలక సంఘం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను త్వరితగతిన పరిష్కరిం చాలని కోరారు. ఆర్‌పిఎస్ఎఫ్ జిల్లా నాయకులు శేఖర్ నాయుడు, నాశీర్,ఖాజా హుస్సేన్, మధు, తదితరులు ఉన్నారు.

పల్లె పండుగ సంగతులు

బనగానపల్లె మండలంలో: రాష్ట్రంలో మళ్లీ పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, గ్రామాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ - వారోత్స వాల్లో నిర్వహిస్తున్నట్లు ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం మండలలోని కైప గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు ఎంపీడీవో వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో వెంకట రమణ, తహశీల్దార్ బి.నారాయణ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎఈ రమణ, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మక్బూల్ హుస్సేన్ పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో: కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి శ్రీకరం చుట్టామని టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ విఆర్ లక్ష్మిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కనకాద్రి పల్లి గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. టిడిపి నాయకులు వెంకట మల్లారెడ్డి సర్పంచ్ శివ శంకర్, ఉప సర్పంచ్ రామలక్ష్మన్న, ఎంపీటీసీ పెద్దన్న, రామిరెడ్డి, పెద్దిరెడ్డి పంచాయతీ రాజ్ ఏఈ అన్వర్ హుస్సేన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేశ్వరి పాల్గొన్నారు.

వెలుగోడు మండలంలో : దేశానికి పల్లె సీమలే పట్టుకొమ్మలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా వేల్పనూరు గ్రామంలో సర్పంచ్, ఎంపిడిఓ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. మొక్కలు నాటి సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సుంకన్న ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ ఏపీవో మల్లికార్జున పాల్గొన్నారు.

బనగానపల్లె మండలంలో: పాతపాడు, సాదుకొట్టం గ్రామాలలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్లకు సర్పంచ్ బెదుదల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్షావలి పిడి జగన్నాధ రావు, ఎంపీడీవో వెంకటరమణ, ఈసి మక్బుల్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి శకుంతల, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా మండలంలో: కూటమి ప్రభుత్వంతోనే పల్లెల ప్రగతి సాధ్యమని టిడిపి సీనియర్ నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పుట్టల కృపమ్మ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మల్లెం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, ఎంపిడిఓ గోపి కృష్ణ, ఏఈ పిఆర్ ఆర్డబ్ల్యూఎస్ బషీర్, ఏపీవో గౌరీ భాయ్, టిడిపి నాయకులు గుండ్రెడ్డి తిరుపతి రెడ్డి, గోపు జయ రామిరెడ్డి, ఉపసర్పంచ్పద్మవతమ్మ, మధు, వెంకటేశ్వర్లు, అల్లబకస్, పంచాయతీ సెక్రటరీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ సాహిత్యవేత్త సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ జయంతి

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు హఫీజ్ అంజద్ బాష సిద్దిఖి అధ్యక్షతన స్థానిక అంజుమన్ షాదిఖానాలో సంఘ సంస్కర్త, ఉర్దూ సాహిత్యవేత్త సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడీపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాయలసీమ స్థాయి ఉర్దూ సెమినార్‌కు డా.అబ్దుల్ హఖ్ ఉర్దూ యూని వర్సిటీ అధ్యాపకులు డా.ఎస్ఎస్ మొయినుద్దీన్, ప్రముఖ ఉర్దూ సాహిత్యవేత్తలు సత్తార్ ఫైజి, మగ్బుల్ అహ్మద్, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ అజీజ్‌లు పాల్గొని పరిశోధనాపత్రాలు, వ్యాసాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనారిటీ ఉర్దూ, తెలుగు మాధ్యమం విద్యార్థులకు సిఇడిఎం ద్వారా జొయ ఉర్దూ కొచింగ్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించి, మంత్రి ఫారూఖ్ ఉచిత మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్, నాగార్జున, ఉర్దూ డిఐ అస్మద్దీన్, మౌలానా మహబూబ్ బాషా, ప్రోగ్రామ్ కన్వీనర్లు అబ్దుల్ అజీజ్, అంజద్ షరీఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షమీమ్ బాను, షమీమ్ బెగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నీట మునిగిన కాలనీలను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర- నందికొట్కూరు : పట్టణంలో భారీవర్షం వల్ల నీట మునిగిన మారుతి నగం, 14వ వార్డులో వర్షం నీళ్ళు తీవ్రంగా రావడంతో గురువారం ఉదయం ఆయా కాలనీలో నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ బేబీ, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, 14వ వార్డు కౌన్సిలర్ అశోక్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు కాలనీవాసులకు ధైర్యం చెప్పారు. 14వ వార్డులో అధికంగా వర్షాలు రావడంతో ఆ వార్డ్‌లో డ్రైనేజీ కాలువల్లో నీళ్లు చేరడంతో కౌన్సిలర్ అశోక్ దగ్గర ఉండి జేసీబీ ద్వారా శుభ్రం చేయించడం జరిగింది. ఎడతెరపని వానలకు ఇళ్లలోకి నీరు రావడంతో ధాన్యం తడిసి పోయిందని ఆయా కాలనీవాసులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ధాన్యం తడిసిపోయిన వారి ఆధారు బియ్యం కార్డు జిరాక్స్ లను మాకు ఇస్తే వాటి వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామని కమిషనర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

కూలిన మట్టి మిద్దెలు..

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని నాగులకట్ట వీధికి చెందిన జింక చిన్నహుసేన్‌వలి మట్టి మిద్దె కూలగా, పెను ప్రమాదం తప్పింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం.. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి మట్టిమిద్దె గురువారం తెల్లవారు జాము కూలి పోయింది. కానీ ఆ సమయంలో ఇంట్లో నివసిస్తున్న కుటుంబ సభ్యులు సోపాలో నిద్ర పోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఇంట్లో ఉన్న వస్తువులు టీవీ, ధాన్యం బస్తాలు, వంట సామాగ్రి, బట్టలు ఇతర వస్తువులు నేలమట్టమై దాదాపు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. మండలంలోని మల్లెవేములలో వర్షాలకు కసెట్టి హరిప్రసాద్‌కు చెందిన మట్టి మిద్దె కూలి పోవడంతో గృహోపకరణాలు ధ్వంసం అయ్యాయు. మండలంలోని వివిధ గ్రామాలలో భారీ వర్షాలకు మట్టి మిద్దెలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వెంటనే ప్రభుత్వం తమని ఆదుకోవాలని బాధితులు కోరారు. 26

దిగువ అహోబిలంలో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో పవిత్ర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయాన్నే ఉత్సవమూర్తులు శ్రీ ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు నవ కలశ అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వస్త్రాలతో, పూల మాలలతో, పవిత్రాలతో అలంకరించారు. ప్రధానార్చకులు వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులను యాగశాలకు తీసుకెళ్లి అక్కడ హోమం నిర్వహించారు. ఈ పవిత్రోత్సవాల కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

విశాలాంధ్ర - పాములపాడు : గొర్రెలు, మేకలలో వచ్చే నట్టల నివారణకు మందులు వేసే కార్యక్రమాన్ని రాష్ట్ర పశువు సమర్థ శాఖ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పశువైద్యాధికారులు అనిల్, భాస్కర్లు తెలిపారు. గురువారం పాములపాడు పశువైద్యాధికారి అనిల్ జూటూరు, రుద్రవరం గ్రామాల్లో, వేంపెంట పశువైద్యాధికారి వేంటంట గ్రామంలో సామూహిక గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు మేకలలో బట్టలు చేరడం వల్ల అవి బలహీనపడి రోగాల బారిన పడతాయని వాటి నివారణకు పశుసంవర్ధక శాఖ ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని ఈనెల 31 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం జూటూరు రుద్రవరం గ్రామాల్లో 850 మందును జీవాలకు తాగిపించడం జరిగింది. వేంపెంట గ్రామంలో వెయ్యి గొర్రెలకు 200 మేకలకు నట్టల మందు తాపించడం జరిగిందని వెంట పశువైద్యాధికారి భాస్కర్ తెలిపారు. పశుసంవర్ధక సహాయకుడు తిరుమలేష్, గోపాలమిత్ర సిబ్బంది భాస్కర్, మున్వర్ రైతులు పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షం..

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండలంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత రాత్రి నుండి ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా చిన్న పాటి వర్షం కురుస్తూనే ఉంది. ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన మొక్కజొన్న, కంది, వరి, సీడుపత్తి, పొగాకు, తదితర పంటలకు నష్టం వాటిల్లె ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని లోతట్టు కాలనీలో రహదారులన్ని జలమయమయ్యాయి. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కుందూనది ఉధృతంగా ప్రవహిస్తూంది. భీమునిపాడు, ఆర్.జంబు లదిన్నె ప్రధాన రహదారిలో హరివరం గ్రామంలో వర్షం నీరు బయటకు వెళ్లే మార్గంలేక నీరంతా రహదారిపైనే ప్రవహిస్తూ ఉంది.

నాటు సారా విక్రయిస్తున్న ఇరువురు అరెస్ట్

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండలం లోని, అల్లూరు గ్రామంలో గురువారం జరిపిన దాడులలో గ్రామానికి చెందిన అడ్డాకుల మల్లికార్జున, తెలుగు ఈశ్వరయ్యల నుంచి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు తెలిపారు. అరెస్టు చేసిన వారిని తదుపరిచేరి నిమిత్తం నందికొట్కూరు రిజిస్టర్ ముందు హాజరపరచడం జరుగునన్నారు. నందికొట్కూరు ఆబ్కారీ ఎస్ఐ జఫరుల్లా, కర్నూలు ఇన్ఫోర్స్మెంట్ సిఐ కృష్ణ, ఎస్ఐ మారుతి సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షాలు.. స్థంబించిన జనజీవనం



విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలో బుధవారం రాత్రి నుండి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుంది. దీంతో మండలంలో 26.2 మి.మిల వర్షపాతం నమోదైంది. దీంతో జనజీవనం స్థంభించి పోయింది. గురువారం తెల్లవారు జామున ఉరుములు, మెరుపులతో ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. ఇదే సమయంలో మండలంలోని నగళ్ళపాడు గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీహజ్రత్ ఇమాంవలి దర్గా ఎదురుగా ఉన్న జీవీ వృక్షం అడుగు భాగాన్ని తాకి భూమి క్రింది భాగానికి చొచ్చుకొని వెళ్లింది. పిడుగు తీవ్రతకు చెట్టు క్రింది భాగంలో తోలు వలచినట్లుగా ఆనవాళ్ళు ఏర్పడి, చెట్టు క్రింద ఉన్న లావుపాటి అరుగు బండలు తునాతున కలయ్యాయి. సమీపంలో ఉన్న విద్యుత్తు తీగలు పిడుగుపాటుకు కాలిపోగా, ట్యూబ్ లైట్ పగిలిపోయింది. చెట్టు సమీపంలో టీ బంకులో నిద్రిస్తున్న లక్ష్మీఓబులేసు, నాయబ్ రసూల్ అను వ్యక్తులకు త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటనతో ఉలిక్కిపడిన గ్రామస్తులు పిడుగు ఎక్కడ పడిందో అర్థంకాలేదు. తెల్లవారిన తరువాత గ్రామస్తులు తండోపతండాలుగా సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను తెలుసుకున్నారు.

యువత స్వయంకృషితో ఎదగాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఇరానీ డ్యూడ్ స్నాక్ బాక్స్ సినిమా ఇరానీ చాయ్‌ను నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించారు. పట్టణం చిన్న చెరువు కట్ట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ డ్యూడ్ ఇరానీ చాయ్ హోటల్‌ను ఫిరోజ్ ప్రారంభించారు. శివరామన్న, భవనాశి వాసు, హోటల్ యజమాని శేఖర్, దూమావత్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకోవడం హర్షనీయమని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాలకు ఆశించకుండా తమ స్వశక్తిపై ఇటువంటి వ్యాపారాలు చేసుకోవడం వల్ల పది మందికి ఉపాధి కల్పించే వారవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు టిడిపి ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య, మౌలానా అబ్దుల్ సలాం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు సి.ఆర్.టి ఉపాధ్యాయులకు 5 నెలలుగా జీతాలు చెల్లించ లేదని వెంటనే జీతాలు చెల్లించాలని గిరిజన ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ అధికారులను కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు పెట్టి గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం ప్రతి చెంచుగూడెంలో ఆశ్రమ పాఠశాలలను నిర్మిస్తే అధికారులు ఉపాధ్యాయులను నియమించక పోవడంతో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో సిఆర్టి ఉపాధ్యాయులు 62 మంది పని చేస్తున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఉపాధ్యాయులకు గత ఐదు నెలలుగా జీతాలు ముట్ట లేదని, విద్యార్థుల చదువులు కుటుంబ పోషణ భారమై ఆ ఉపాధ్యాయులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వారికి జీతాలు చెల్లించాలని, లేనిపక్షంలో త్వరలో డిటిడబ్ల్యు కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్

విశాలాంధ్ర- నందికొట్కూరు : పట్టణంలో ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను గురువారం కర్నూల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన మద్యం పాలసీలో భాగంగా మద్యం షాపులు అన్ని ప్రారంభించాలన్నారు. మద్యము అమ్మకదారులు సమయపాలన పాటించాలని, ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని సూచించారు. నూతన మద్యం షాపులు గుడి, బడి, చర్చి మసీదు సమీపంలో ఏర్పాటు చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిఐ రామాంజనేయులు, ఎస్ఐ జఫరుల్లా పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం..

రుద్రవరం - మండలంలో: మండల కేంద్రంలోని మండల పరిషత్ సమా వేశ భవనంలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఆయా శాఖ లకు చెందిన ప్రభుత్వ అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరుకావాలన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం.. కేసు నమోదు

విశాలాంధ్ర -బనగానపల్లె: నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరువపల్లె గ్రామంలో అదే గ్రామానికి చెందిన తలారి అక్కమ్మ క్వార్టర్ బాటిల్స్ అమ్ముతుండగా నందివర్గం ఎస్ఐ వెంకట సుబ్బయ్య దాడిచేసి, 12 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

వాటర్ వర్క్స్ విభాగంలో అవినీతి జలగ

- కొత్తగా వాటర్ కనెక్షన్ కావాలంటే ముడుపులు ఇచ్చుకోవాల్సిందే

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ వాటర్ వర్క్స్ విభాగంలో ఓ అవినీతి జలగ ప్రజలను పట్టి పీడిస్తోంది. సదరు ఏరియా ట్యాప్ ఇన్స్పెక్టర్‌కు ముడు పులు ఇచ్చుకుంటేనే పనులు జరుగుతా యన్నది బహిరంగ రహస్యం. కల్లూరు అర్బన్ పరిధిలోని కోడుమూరు రోడ్డులో జాయ్ హెరామ్స్, అభినయ హెరామ్స్, మల్లారెడ్డి ఫేస్-2 తదితర కాలనీలలో గృహ నిర్మాణాలు జరుగుతున్నాయి. ట్యాప్ కనెక్షన్ తీసుకోవా లనుకునే గృహ యజమానులు వారి డాక్యుమెంట్లతో పాటు నగరపాలక సంస్థ పేరున తీసిన డిపాజిట్ డిడిని వార్డు సచివాలయంలో సమర్పించాలి. ఆ తర్వాత వార్డు సెక్రటరీ ఇచ్చిన రిసిప్ట్ ట్యాప్ ఇన్స్పెక్టర్కు ఇవ్వాల్సి ఉంది. ప్రధానంగా ఎస్టిమేట్ చార్జీలను మీటర్ చొప్పున సదరు ఇంటి దూరాన్ని బట్టి మట్టి రోడ్డు అయితే ఒక రేటు కాంక్రీట్ రోడ్డుకు అయితే మరొక రేటు ప్రకారం ఇంటి యజమానులు భరించాల్సి ఉంది. సదరు ట్యాప్ ఇన్స్పెక్టర్ కొంతమంది ఎస్టిమేట్ చార్జీలను నగరపాలక సంస్థకు చెల్లించకుండా సొంత జోబులోకి వేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నగరపాలక సంస్థకు ఎవరైతే ఎస్టిమేట్ చార్జీలు చెల్లిస్తారో వారివే అధికారిక వాటర్ కనెక్షన్లుగా గుర్తిస్తారు. ఇది తెలియక గుడ్డిగా సదరు ట్యాబ్ ఇన్స్పెక్టర్‌కు ఎస్టిమేట్ చార్జీలు ఇచ్చి మోస పోయిన వారు కోకొల్లలు. ట్యాప్ కనెక్షన్ కోసం ఎస్టిమేట్ చార్జీలతోపాటు అదనంగా ఇంటి యజమానుల నుండి రూ 2వేల నుండి 5వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే కాకుండా కమర్షియల్ కాంప్లెక్స్‌కు డొమెస్టిక్ వాటర్ కనెక్షన్లు ఇచ్చి వేలాల్లో సొమ్ము చేసుకుం టున్నారని విమర్శలు ఉన్నాయి. ఆయన సదర్ ఏరియాలోని నేషనల్ హైవే రోడ్డు లోని శిల్ప నందన వనం పక్కన ఓ కమర్షియల్ కాంప్లెక్స్‌కు, డి-మార్ట్ వెనక మరో కమర్షియల్ కాంప్లెక్స్‌కు డొమెస్టిక్ వాటర్ కనెక్షన్ ఇచ్చి డబ్బులు సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు ట్యాప్ ఇన్స్పెక్టర్ అవినీతి అక్రమాలపై ఇంజనీరింగ్ విభా గం ఉన్నతాధికారులు, కమిషనర్ స్పందించి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.



ట్యాప్ ఇన్స్పెక్టర్ విధుల నుంచి తొలగిస్తాం : సదర్ ఏరియా ట్యాప్ ఇన్స్పెక్టర్ అవినీతిపై డీఈఈ నరేష్‌ను వివరణ కోరగా ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన మాట నిజమేనని చెప్పారు. మూడు రోజుల క్రితమే ఎస్ ఈ సదరు ట్యాబ్ ఇన్స్పెక్టర్‌కు నోటీస్ ఇచ్చారని తెలిపారు. మూడు రోజుల్లో ట్యాప్ ఇన్స్పెక్టర్ విధుల నుండి ఆయనను తొలగిస్తున్నట్లు చెప్పారు.

అవినీతి, అక్రమాలను బహిర్గతం చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : బుగ్గ రామేశ్వర దేవస్థాన ఈవో ప్రసాద్ రూ.1 కోటి 30 లక్షలు దేవుని సొమ్ము స్వాహా చేయాలనే ఆరోపణలపై చేపట్టిన విచారణ అంశాలను బహిర్గతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం , జిల్లా సమితి సభ్యులు మహేష్, శ్రీనివాసులు, సిపిఐ ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్, డిమాండ్ చేశారు. గురువారం ఈఓ అక్రమాలను బహిర్గతం చేయాలని కోరుతూ డిప్యూటి కమీషనర్‌కు వారు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్ లు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలోని శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన డబ్బులు రూ.1 కోటి 30 లక్షలను ఈవో ప్రసాద్ దేవాదాయ శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా సొంత అకౌంట్ మళ్లించాడని ఆరోపణలు ఉన్నాయన్నారు. దేవస్థానం భూముల్లో గ్రీన్ కో విద్యుత్ టవర్ లైన్, తీగలు వెళితే గ్రీన్ కో యాజవ మాన్యం నుండి దాదాపు రూ.12 లక్షల డబ్బులు తీసుకొని సొంతంగా వాడుకున్నాడని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ నెల 9న దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపించారని, విచారణకు సంబంధించిన విషయాలు బహిర్గతం చేయకపోవడంతో దేవస్థాన ఈవో అవినీతి అక్రమాల పైన విచారణ చేసిన అధికారులు కుమ్మకు అయ్యారని కాల్వబుగ్గలో ప్రజలు అనుమానిస్తున్నార న్నారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, ఈవో ప్రసాద్ పైన క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయడంతో పాటు తన స్వాహా చేసిన మొత్తం డబ్బును రికవరీ చేయాలన్నారు. లేనిపక్షంలో సీపీఐ నాయకత్వంలో ఓర్వకల్లు మండలంలోని ప్రజలను కలుపుకొని ఈవో అవినీతి అక్రమాల పైన విచారణ జరిపించి చర్యలు తీసుకునేంతవరకు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ ఆదేశించారు. గురువారం భాగ్యనగర్ 30వ సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సెలవులు నమోదు, హాజరు పట్టికను పరిశీలించారు. లాగిన్లలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల ధరకాస్తుల వివరాలను అడిగితెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో జరిగే అభివృద్ధిపై పనులపై నివేదికలు రూపొందించుకోవాలని, అంగన్వాడీ, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు, విధుల్లో భాగంగా బయటకు వెళ్ళేటప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పలు రికార్డులను, దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆర్ఓ జునైద్, మేనేజర్ ఎన్.చిన్నరాముడు పాల్గొన్నారు.

పత్తికొండ ఎంపీడీవోగా సువర్ణ లత

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండ ఎంపీడీవోగా సువర్ణ లతను జిల్లా అధికారులు నియమించడంతో గురువారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి, మర్యాదపూర్వకంగా కలిశారు.

స్పందించిన ఎక్సేంజ్ శాఖ అధికారులు

విశాలాంధ్ర- వెల్దుర్తి: సీపీఐ ఆధ్వర్యంలో పేపర్లలో వచ్చిన కథనానికి స్పందించిన ఎక్సేంజ్ శాఖ అధికారులు స్పందించారు. మండల కేంద్రమైన కొత్త బస్టాండ్ ఆవరణంలో శివుని గుడి వెనకాల మద్యం షాపును తక్షణమే తొలగించాలని సిపిఐ ఆధ్వర్యంలోబుధవారం రాత్రి ఒక ప్రకటనలో కోరారు. గురువారం పేపర్లో వచ్చిన కథనానికి ఎక్స్చేంజ్ శాఖ స్పందించి ఎక్స్చేంజ్ అధికారిని మంజుల మరొక చోటికి మద్యం షాపును మాదుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ పట్టణ కార్యదర్శి చిన్నమాదులు గ్రామాల్లో, పట్టణంలో నాటు సారా, కల్తీ కల్లు, అరికట్టాలని ఎక్సైజ్ శాఖ సీఐ మంజులకు వినతిపత్రం అందజేశారు.

మున్సిపల్ టీపీఓగా బాల మద్దయ్య

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా గురువారం బాల మద్దయ్య బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణకు నూతనంగా వీధుల్లో చేరిన టిపిఓ బాల మద్దయ్య పుష్ప గుచ్చాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో భాగంగా నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం నుండి ఆదోని మున్సిపల్ కార్యాలయానికి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా రావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్లానింగ్ సెక్రటేరియట్‌గా పని చేస్తున్న సచివాలయ సిబ్బంది టీపిఓను సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏసిపి టి.కృష్ణ సింగ్, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

టెట్ పరీకకు 345 మంది గైర్హాజర్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయ అర్హత (టెట్) పరీక్షకు 673 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. జిల్లాలో గురువారం జరిగిన టెట్ పరీక్షకు మొత్తం 3015 మంది ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం జరిగిన పరీక్షకు 2670 మంది హాజరయ్యారు. ఇందులో 345 మంది గైర్హజరయ్యారు. మధ్యహ్నం జరిగిన పరీక్షకు 1507 మండికిగాని, 1346 మంది హాజరు కాగా, 161 మంది అభ్యర్థులు గైర్హాజర్ అయ్యారు. పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి కేకే సామ్యూల్ పరిశీలించారు.

రూ.50 వేల నష్ట పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలో నష్టపోయిన పత్తి పంటను సిపిఐ నాయకులు పరిశీలించారు. గురువారం సిపిఐ మండల కార్యదర్శి బి.మారెప్ప, రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య గురువారం మాట్లాడుతూ హొళగుంద గ్రామం చెందిన చాకలి గోవిందు అనే రైతు వర్షాలు సరిగ్గా లేక పంట వచ్చే సమయంలో వర్షాలు వచ్చి నష్టం చేసిందని, ఎకరానికి దాదాపు రూ.30 వేల ఖర్చు పెట్టాడదన్నారు. ఎకరానికి 5 క్వింటాలు పత్తి వచ్చిందని, వెంటనే రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు ప్రజలు, రైతులు, రైతు సంఘం నాయకులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో యువత పాత్ర కీలకం



విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ప్రజాస్వామ్యంలో యువత పాత్ర కీలకమైందని కర్నూలు నియోజకవర్గ ఈఆర్ఓ, నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, మెరుగైన పాలనకు బాటలు వేస్తూ పౌరుల బంగారు భవితను ఓటే నిర్దేశిస్తుందన్నారు. దేశ గతిని మార్చేది, వ్యవస్థలో మార్పునకు నాంది పలికేది ఓటేనని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను కలిగిన భారతదేశంలో ఎన్నికల నిర్వహణను కుంభమేళాగా పరిగణిస్తారన్నారు. చైతన్యశీలురైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి దీపస్తంభాలని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓ, తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్లు ధనుంజయ, శ్యామ్, కళాశాల సినియర్ అధ్యాపకులు జాల గంగాధర్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

రీసర్వే గ్రామాల్లో.. గ్రామ సభలు

విశాలాంధ్ర - నందవరం: రీ సర్వే గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ కె.శ్రీనివాసులు తెలిపారు. గురువారం తహశీల్దార్ ఛాంబర్‌లో వీఆర్వోలతో గ్రామ సభలపై సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18న ఇబ్రహీంపురం, 19న మాచాపురం, 22న మిట్ట సోమాపురం, 23న పూలచింత, 24న పెద్ద కొత్తిలి, 25న జోహార పురం, 26న ధర్మపురం, 29న గురజాల, 30న రాయచోటి, నవంబర్ 1 నాగలదిన్నె, 2న పోనకలదిన్నె, 5న చిన్న కొత్తిలి, 6న గంగవరం గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నామని, రీ సర్వేలో సమస్యలున్న రైతులు అర్జీలు పెట్టుకుంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఎవరైనా రైతులు రీ-సర్వేలో భూ సమస్యలు ఉంటే గ్రామ సభలను సద్వినియం చేసుకోవాలని కోరారు.

ఇలా ఉంటే విద్యుత్ ప్రమాదాలు జరగవా.?

విశాలాంధ్ర- హొళగుంద: స్థానిక వాల్మీకి సర్కిల్ వద్ద విద్యుత్ తీగ లపై పిచ్చి మొక్కలు ఈవుగా పెరి గాయని ప్రజలు వాపోయారు. ఆలూరు, ఆదోని, బళ్ళారి కలిపి రోడ్డు మార్గం మధ్యలో విద్యుత్ తీగలకు నేల నుండి పై వరకు పిచ్చి మొక్కలు పెరిగి, పచ్చగా కని పిసున్నా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రజలు ఆరోపించారు. విద్యుత్ ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. రోజు వందలాది వాహనాలు ఎంతో బిజీగా తిరుగుతున్నాయని, ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటుందని అన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ వైర్లపై పెరిగిన ఇచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇలా ఉంటే విద్యుత్ ప్రమాదాలు జరగవాని ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు.

దశాబ్దాలు గడిచినా... అభివృద్ధికి నోచుకోని కాలనీలు

- పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాగా ఇందిరమ్మ కాలనీలు
- చినుకు పడితే చిత్తడి మయం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు చోద్యం చూస్తున్న పాలకులు

విశాలాంధ్ర -కల్లూరు: నిరుపేదలకు సొంతిల్లు ఉండాలనే దృఢ సంకల్పంతో గత ప్రభుత్వాలు ఇందిరమ్మ కాలనీలను నెలకొల్పి వందలాదిమంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. కొండంత ఆశతో గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు నిరాశ ఎదురై, నిత్యం అవస్థలు పడుతున్న పరిస్థితులు పందిపాడు, ఇందిరమ్మ కాలనీల్లో చోటు చేసుకుంది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాగా కాలనీలు దర్శనమిస్తున్నా నగరానికి కూతవేటు దూరంలో ఉన్న అధికారులు పాలకులు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. పరిధిలో పందిపాడు ఇందిరమ్మ కాలనీ దశాబ్దాలు గడుస్తున్నా ఆ కాలనీకి నేటి వరకు స్థిరమైన పేరు లేకపోవడం శోషనీయం. నామ్ కే వాస్తేగా పందిపాడు ఇందిరమ్మ కాలనీగా నివాసం ఉంటున్న పేదలు దైనందిన జీవితంలో అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. 2009 దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయా ంలో ఇందిరమ్మ కాలనీ పేరిట సుమారు 2500 మంది పేదలకు ఇక్కడ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. 15 సంవత్సరాలుగా కనీస మౌలిక వసతులలేక అవస్థలు పడుతున్నారు. నగరానికి కూత వేటు దూరంలో ఉన్న విద్యుత్ దీపాలు సరిలేక చీకట్లో అనునిత్యం బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించే పరిస్థితులు దాపురించాయి. నాయకులు, అధికారులు పట్టించుకోవట్లేదని తమ సమస్యలు వినడం లేదని సమస్యలు విన్నవించుకున్న ప్రతిసారి చూద్దాం చేద్దాం అంటూ కాలయాపన చేస్తున్నారని వాపో తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన జిల్లా ఉన్నతా ధికారులకు పలు మార్లు వినతి పత్రాలు అందజేసిన సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా మారాయని అప్పులుచేసి ఇళ్ళు నిర్మించుకొని నష్టపోయామని ఆవేదన వెల్లడిస్తున్నారు. ఇంటి నిర్మాణ విషయంలో ప్రభుత్వం సరైన సహకారం అందించకపోవడంతో ఇల్లు కట్టుకోలేక ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలు మొలిశాయి. పాములు, తేలు సంచి నుంచి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కళ్ళల్లో ఒత్తులు వేసుకుని జీవించే పరిషత్తులు నెలకొన్నాయి. ఆటో, స్కూటర్లు రోడ్డు పైన తిరగలేని పరిస్థితి, ఇళ్ళు కట్టుకోవడానికి సిమెంటు, స్టీలు తెచ్చుకుంటే వాటిని ఎత్తుకు పోతున్నారని సాయంత్రం వేళల్లో మందుబాబులు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే ఆదుకోవాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

పల్లె పండుగ సంగతులు

క్రిష్ణగిరి మండలంలో... గ్రామాల అభివృద్దే టీడిపి ప్రభుత్వ ధ్యేయమని గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ అన్నారు. గురు వారం మండల పరిధిలోని చుంచుయర్రగుడి, పెద్దొడ్డి చిట్యాల, గ్రామాల్లో పల్లె పండుగ సందర్భంగా సిసి రోడ్లకు భూమి పూజను ఎంపీడీవో మోహన్ కుమార్ సమక్షంలో నిర్వహించారు. పంచా యతీరాజ్ ఏఈ జాకీర్ హుస్సేన్, ఏపీవో నాగ సులోచన కార్యదర్శి కరీమునిస, ప్రకాష్ గౌడ్, శేఖర్ గౌడ్ పుల్లయ్య, బొట్టే వెంకటేష్, మాజీ ఎంపిటిసి నాగేష్, చిట్యాలప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

హొళగుంద మండలంలో.. లింగదాహళ్లిలో గురువారం పల్లె పండగ కార్యక్రమం జరిగింది. టిడిపి నాయకుడు హనుమంత రాయుడు మాట్లాడుతూ రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్నిర్మించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు శేషగిరి మల్లికార్జున, వార్డు నెంబర్ వెంకటేష్ ,పంచాయతీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది ఏఈ యమునప్ప ఏపీవో భక్తస్థలం, ఈఏ అన్వర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, సర్పంచ్ పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

హెబ్బటంలో గురువారం పల్లె పండుగ కార్యక్రమం సర్పంచ్ నాగవేని అదేక్ష తనలో జరిగింది. బస్టాండ్ నుండి గ్రామపంచాయితీ కార్యాలయం వరకు రూ.10లక్షలతో నిర్మించే సీసీ, డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఇ.యమునప్ప, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ, ఏపీవో భక్తవత్సలం, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, ఈఏ అన్వర్, ఈసీ సూర్య, టిడిపి నాయకుడు నరసప్ప, విరుపాక్షి, గుబ్బెళ్ల లక్ష్మన్న, డ్రైవర్ ఈరన్న, అయ్యాలప్ప, హెచ్ పకీరప్ప, శంకరప్ప, బిజెపి నాయకుడు కాలప్ప, పాల్గొన్నారు

గోనెగండ్ల మండలంలో.. హెచ్ కైరవాడి గ్రామంలో ఎంపీడీవో మణి మంజీరా, పీఆర్ ఏఈ శంకర్, టీడీపీ మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, నాయకులు తిమ్మరెడ్డి, రాజేష్‌లు సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. హెచ్ కైరవాడి గ్రామ టిడిపి నాయకులు, మీలటరీ నసురు ద్దీన్, శ్రీరాములు, గురునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు మండలంలో.. కల్లుకుంట, నౌలేకల్, ముచ్చిగిరి గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం టీడీపీ నియోజకవర్గ యువనాయకులు రామకృష్ణారెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్నలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నౌలేకల్ గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో అంగన్వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రానికి ప్రహరి గోడలు, ముచ్చిగిరి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో అంగన్వాడీ కేంద్రానికి ప్రహరి గోడ, సీసీ రోడ్డు, కల్లుకుంట గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఎంపీడీఓ జయరాముడు, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ఖాదర్ బాష, ఏపీఎం శ్రీనివాసులు, ఏపీఓ ఖాదర్ బాష, క్లస్టర్ టీఏ గిడ్డయ్య, టీడీపీ నాయకులు విజయ్, బొగ్గుల తిక్కన్న, నరసన్న, కుమార్, దాసప్ప రెడ్డి, తాయన్న, నాగప్ప, పక్కిరెడ్డి, తిక్కన్న, ఈరన్న, వెంకటేష్, రాముడు, రాజు, నాగేష్, మానప్ప, నర్సింహులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కోయిలకొండ గ్రామ సేవకుడు మృతి...

విశాలాంధ్ర - కృష్ణగిరి: కోయిలకొండ గ్రామ సేవకుడు నభీ సాహెబ్ అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన గురు వారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కోయిలకొండ గ్రామ సేవకుడుగా పనిచేసి గ్రామ ప్రజల మన్ననలు పొందారున్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సమాచారం వచ్చిన వెంటనే గ్రామంలో దండోర వేయించి ప్రజలకు తెలియజేసేవాడని వీఆర్వోలు అన్నారు. అధికారులు ఎవరు వచ్చినా వారి వెంట ఉంటూ గ్రామ సమాచారాన్ని అందించేవాడని తెలిపారు. మృతి చెందిన సమాచారం తెలిసిన వెంటనే చిట్యాల వీఆర్వో అయ్యన్న, కోయిలకొండ విఆర్వో మద్దిలేటి వచ్చి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెవెన్యూ శాఖ తరపున ఆర్థిక సహాయం భూస్థాపా కార్యక్రమానికి అందించారు.

తహశీల్దార్‌గా విద్యాసాగర్ ..

విశాలాంధ్ర - ఓర్వకల్లు : స్థానిక మండల విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ విద్యాసాగర్‌రైతు సంఘం మండల కార్యదర్శి సుధకార్, ఆర్పిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్ర నాథ్, పిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అయ్యన్నలు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని గ్రామా రైతులు ప్రజాల సమస్యలను కాలయాపన చేయకుండా తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఎల్లయ్య, సూరి, మనోహర్, వేంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర- చిప్పగిరి: మండల కేంద్రమైన చిప్పగిరి లోని వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని చిప్పగిరిలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు టిడిపి సీనియర్ నాయకులు రామదుర్గం తిమ్మయ్య, గోవిందప్ప, వాల్మీకి నాయకులు కొండా గోవిందప్ప, గుమ్మనూరు అంపయ్య, దేగల హాల్ లింగన్న, రవి కుమార్ యాదవ్, కుందన గుర్తి సర్పంచ్ పురుషోత్తం, సురేష్ జయన్న, సుంకన్న, సురేష్ కుమార్, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నతుడు వాల్మీకి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష పేర్కొన్నారు. గురువారం ఉదయం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుణ్య భూమి, కర్మ భూమి మన భారత దేశమని రామాయణం మన పూజ్య గ్రంథమని అలాంటి గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి పూజ్యనీయులన్నారు. వాల్మీకి మహర్షి రామాయణంలో దాదాపు ఇరభై నాలుగు వేల శ్లోకాలు రాశారన్నారు. మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా ఆచరిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ ముంతాజ్, వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి కృష్ణమ నాయుడు, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బీసీ మద్దిలేటి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకట లక్ష్మమ్మ,వాల్మీకి బోయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కుబేర స్వామి, కురువ, మాదాసు కురువ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామకుమార్,బీసీ వెల్ఫేర్ జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు,బీసీ సంఘాల నాయకులు సత్రం రామకృష్ణ, బేతం కృష్ణుడు, సందడి మహేష్, ఈపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హొళగుందలో..

క్రిష్ణగిరిలో..

కోడుమూరులో..

ఆలూరులో..

పెద్దకడబూరులో..

జిల్లా ఎస్పీ కార్యాలయంలో..

ఆస్పరిలో..

నందవరంలో..

జిల్లా పరిషత్‌లో..

పత్తికొండలో..

కౌతాళంలో..

ఆదోనిలో..

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 17, అక్టోబర్ 2024

ఆలూరు అభివృద్ధి వీరభద్ర గౌడతోనే సాధ్యం

విశాలాంధ్ర – ఆస్పరి : జిల్లాలో అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి టిడిపి ఆలూరు తాలూక ఇన్చార్జి వీరభద్ర గౌడ్‌తోనే సాధ్యమని టీడీపీ జిల్లా నాయకులు శ్రీనివాసులు గౌడ్, మాజీ ఎంపీపీ వెంకటేష్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సాలిసాబ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఉచ్చిరప్ప యాదవ్, టిడిపి మాజీ కన్వీనర్ తిమ్మన్న, మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, సర్పంచ్ ఆంజనయ్య, ఎంపీటీసీ రహంతుల్లా, తెలుగు యువత నాయకులు రాజుకుమార్, సతీష్ కుమార్‌లు అన్నారు. గురువారం స్థానిక మహాత్మా గాంధీ పార్క్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్‌పై ప్రతిపక్ష పార్టీ పత్రికలో నిరాధారమైన ఆరోపణలతో బురద జల్లే ప్రయత్నం చేస్తూ కథనం రాయడంపై వారు మండిపడ్డారు. అమ్మకానికి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అనే కథనంతో ఆలూరు టీడీపీ ఇంఛార్జి వీరభద్ర గౌడ్‌పై అసత్య ప్రచారం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. ఆలూరు నియోజకవర్గం ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు వీరభద్ర గౌడ్ నిజాయితీపై నమ్మకం ఉందని, నాయకులను, కార్యకర్తలను కాపాడుకుంటూనే టీడీపీ అభివృద్ధి కోసం శత్రువుని సైతం దగ్గరకు పిలుచుకొని క్షమించే గుణమున్న బోలోశంకరుడని పేర్కొన్నారు. పత్రికలు, పాత్రికేయుల పైన తమకు ఎలాంటి రాగాద్వేషం లేదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మధు, అశోక్ కుమార్, హై స్కూల్ చైర్మన్ పూజారి తాయన్న, పుట్ట వీరేశ్, శివ, మహేష్, మారేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతతోనే మానవ వనరుల అభివృద్ధి

విశాలాంధ్ర – బ్యూరో కర్నూలు: అక్షరాస్యత తోనే మానవ వనరుల అభివృద్ధి సాధ్య మవుతుందని, ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉల్లాస్ కార్యక్రమం అమలు పై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో 50 ఏళ్ల లోపు ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి, వారికి చదవడం, రాయడం నేర్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న వారిని చింత ఉపాధ్యాయులు గా గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. వీరితో పాటు సచివాలయ ఉద్యోగులను కూడా ఇందులో భాగస్వాములు చేయాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఐదు నుండి పదిమంది నిరక్షరాస్యులను ఎంపిక చేసుకుని చదువు చెప్పేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జడ్పీ సీఈఓ ను ఆదేశించారు..వారికి వీలున్నప్పుడు తరగతులు బోధించేలా చూడాలని కలెక్టర్ సూచించారు.. తరగతులకు సంబంధించిన మెటీరియల్,

వీడియోలను వాట్సప్ ద్వారా సచివాలయం సిబ్బందికి పంపించేలా చర్యలు తీసుకోవాలని వయోజన విద్యా శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పొదుపు సంఘాల మహిళలు, సచివాలయం సిబ్బంది సర్వే చేసి గ్రామంలో నిరక్షరాస్యుల జాబితాను తయారు చేసుకోవాలన్నారు. పొదుపు సంఘాల్లో వాలంటీర్ టీచర్లను గుర్తించాలని కలెక్టర్ డిఆర్డిఏ ఎపిడి ని ఆదేశించారు. ముందుకు వచ్చిన వాలంటరీ టీచర్లక, సచివాలయ సిబ్బందికి పురస్కా రాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. తరగతుల నిర్వహణకు అంగన్వాడీ కేంద్రాలను గుర్తించాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. అక్షరాస్యతా తరగతులు సక్రమంగా నిర్వహించేలా పంచాయతీ సెక్రటరీలు, ఈవోపీఆర్డీలు, ఎంపీడీవోలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, టీచర్లు సమర్థవంతంగా తరగతులు నిర్వహించేందుకు తగిన శిక్షణ, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. చదువు నేర్చుకున్న వారికి ఆరు నెలలకు ఒకసారి ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షలు నిర్వహించి, సర్టిఫికేట్ అందజేయబడుతుం దని కలెక్టర్ తెలిపారు..6 నెలలకు ఈ అంశంపై అన్ని మండలాల ఎంపిడిఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమం అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, వయోజన విద్య శాఖ డెప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డిఈఓ శామ్యూల్, డిపిఓ భాస్కర్, సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ,ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఎ ఎపిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

ఎడతెరిపిలేని వర్షంతో ఇబ్బందుల్లో ప్రజలు

విశాలాంధ్ర – హొళగుంద: మండలంలో రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. దీనివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కారు మబ్బులు, దట్టమైన మేఘాలు ఆవరించుకోవడం తో, చల్లని గాలులు ఉంచ డం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, రోగస్తులు అనారోగ్యానికి గురవుతున్నారని ప్రజలు తెలి పారు. వర్షం వల్ల పత్తి ఇతర పంటలు దెబ్బతింటున్నాయని, దిగుబడికి వచ్చిన వేరు శనగ కాయాలను తీయాలన్న వర్షం అడ్డంకిగా మారిందని రైతులు పేర్కొన్నారు. వర్షం వల్ల ఇబ్బంది పడకుండా తహశీల్దార్ కె.సతీష్ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. వర్షం వల్ల పంటలకు పురుగుల బెడద అధికంగా ఉంటుందని, పురుగుల బెడద కోసం వర్షంలోనే మందులను పిచికారి చేస్తున్నామని, మందు నీటిలో కొట్టుకుపోయి వేలాది రూపాయలు నష్టపోతున్నామని రైతులు పేర్కొన్నారు. పడిన వర్షానికి శనగ, జొన్న ఇతర పంటలను నల్లరేగిడిలో వేసుకుంటున్నామని రైతన్నలు అన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర – ఓర్వకల్లు : వాల్మీకి జయంతి వేడుకలను మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, గ్రామాలలో వాల్మీకులు ఘనంగా నిర్వహించారు. ఉయ్యాలవాడ గ్రామంలో బోయ వసుల వెంకటేశ్వర్లు ఎల్లరాముడు సుబ్బరాయుడు బొట్టు పుల్లయ్య బుడ్డన్న గారి దస్తగిరి, తలారి శివ గొల్ల గౌతమ్ రామకృష్ణలు వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించగా వేద పండితులు మంత్రోచ్ఛరణంతో హెూమం మంత్రస్థాపన పూజలు వైభవంగా నిర్వహించారు. లొద్దిపల్లెలో వాల్మీకులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. నన్నూరు గ్రామంలోనీ రాగమయూరిలో వాల్మీకులు వాల్మీకి విగ్రహానికి పూజలు చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కేతవరం గ్రామంలో వాల్మీకులు సర్పంచ్ గోవర్ధన్ వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. కన్నమడకల గ్రామంలో విగ్రహానికి వాల్మీకులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించి సాయంత్రం భజన పోటీలను నిర్వహించారు. హుసేనాపురం గ్రామంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ కార్యాలయంలోనీ అధికారులు, పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు, గ్రామాలలో వాల్మీకులు పాల్గొన్నారు.

ఘనంగా రాజవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – కోడుమూరు : నియోజకవర్గం ఇన్చార్జి, టిడిపి నాయకులు డి.విష్ణు వర్ధన్ రెడ్డి తనయుడు దివంగత టీడీపీ నాయకులు డి.రాజవర్ధన్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలు కోడు మూరులో ఘనంగా జరిగాయి. గురువారం కోడుమూరు పట్టణంలోని శ్రీవాసవి కళ్యాణమండపంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కేఈ మల్లికార్జున గౌడ్ నేతృత్వంలో విష్ణు సేన నాయకులు గంగాధరనాయుడు, ఎల్లప్ప నాయుడు, రవిగౌడ్,రాముడు తదితరుల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు రాజవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగత నేత డి.రాజవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని విష్ణు సేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరయ్యారు. ముందుగా రాజ వర్ధన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

హైస్కూలును తనిఖీ చేసిన బి.లీలా వెంకటా శేషాద్రి

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కే.శామ్యూల్ కర్నూలులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, పెద్ద మార్కెట్, ఉర్దు అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు. ఈ స్కూల్స్ నందు పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలను సందర్శించి సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివేళతామని తెలిపారు. ఆయా సంబంధిత సిబ్బంది పాల్గొనారు.

శ్రీ రాఘవేంద్ర స్వామికి విశేష పూజలు

విశాలాంధ్ర – మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభు దేంద్ర స్వామి శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. తదనంతరం మహా మంగళారతి నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు.

మహర్షి వాల్మీకి నివాళులు..

విశాలాంధ్ర– వెల్దుర్తి: మహర్షి వాల్మీకి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. మహర్షి వాల్మీకి జయంతిసందర్భంగా మండల కేంద్రమైన స్థానిక పాత బస్టాండ్ లో ఉన్న విగ్రహానికి గురువారం మండల వాల్మీకి సేవా సంఘం మండల అధ్యక్షుడు గోపీనాథ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామచంద్ర నాయుడు, బోయపాటి శ్రీనివాసులు, నరసింహ నాయుడు, హరి, పాల్గొన్నారు.

కాలనీవాసులకు శాశ్వత పరిష్కారం చూపాలి : సీపీఐ

విశాలాంధ్ర – నందికొట్కూరు : గత నాలుగు రోజుల నుంచి కురిసిన భారీ వర్షాల కారణంతో మెట్ట భూమి పంట పొలాలోని వర్షపు నీరు మారుతి నగర్, హాజీ నగర్ కాలనీలలో చేరింది. వేకువ జామున నాలుగు అడుగుల మేరా నీరు ప్రవహించిందని, భారీవర్షాల వల్ల కాలని వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆయా కాలనీలలో వర్షపు నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా నాయకులు రఘురామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని మారుతి నగర్, హాజీ నగర్‌లలో సిపిఐ నాయకులు పర్యటించి

కాలని వాసులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి భారీ వర్షాలు కురిసినప్పుడల్లా కాలనీలలో భారీ వర్షపు నీరుచేరుతుందని సమస్యను పరిష్కరించాలన్నారు. సీపీఐ తరుపున అనేక రూపాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రజా ప్రతినిధులు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం సబబు కాదన్నారు. వర్షపు నీరులో విష పురుగులు సంచరించటం వల్ల ప్రజల రాకపోకలకు, వృద్ధులు, విద్యా ర్థులు ప్రాణ భయంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నియో జకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పట్టణ పుర పాలక సంఘం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను త్వరితగతిన పరిష్కరిం చాలని కోరారు. ఆర్‌పిఎస్ఎఫ్ జిల్లా నాయకులు శేఖర్ నాయుడు, నాశీర్,ఖాజా హుస్సేన్, మధు, తదితరులు ఉన్నారు.

ఉర్దూ సాహిత్యవేత్త సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ జయంతి

విశాలాంధ్ర – నంద్యాల : జిల్లా ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు హాఫీజ్ అంజద్ బాష సిద్దిఖి అధ్యక్షతన స్థానిక అంజుమన్ షాదిఖానాలో సంఘ సంస్కర్త, ఉర్దూ సాహిత్యవేత్త సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడీపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాయలసీమ స్థాయి ఉర్దూ సెమినార్‌కు డా.అబ్దుల్ హఖ్ ఉర్దూ యూని వర్సిటీ అధ్యాపకులు డా.ఎస్ఎస్ మొయిను ద్దీన్, ప్రముఖ ఉర్దూ సాహిత్యవేత్తలు సత్తార్ ఫైజి, మగ్బుల్ అహ్మద్, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ అజీజ్‌లు పాల్గొని పరిశోధనాపత్రాలు, వ్యాసాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనారిటీ ఉర్దూ, తెలుగు మాధ్యమం విద్యార్థులకు సిఇడిఎం ద్వారా జొయ ఉర్దూ కొచింగ్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించి, మంత్రి ఫారూఖ్ ఉచిత మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్, నాగార్జున, ఉర్దూ డిఐ అస్మద్దీన్, మౌలానా మహబూబ్ బాషా, ప్రోగ్రామ్ కన్వీనర్లు అబ్దుల్ అజీజ్, అంజద్ షరీఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షమీమ్ బాను, షమీమ్ బెగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారీ వర్షాలు.. స్థంబించిన జనజీవనం

విశాలాంధ్ర – చాగలమర్రి : మండలంలో బుధవారం రాత్రి నుండి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుంది. దీంతో మండలంలో 26.2 మి.మిల వర్షపాతం నమోదైంది. దీంతో జనజీవనం స్థంభించి పోయింది. గురువారం తెల్లవారు జామున ఉరుములు, మెరుపులతో ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. ఇదే సమయంలో మండలంలోని నగళ్ళపాడు గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీహజ్రత్ ఇమాంవలి దర్గా ఎదురుగా ఉన్న జీవీ వృక్షం అడుగు భాగాన్ని తాకి భూమి క్రింది భాగానికి చొచ్చుకొని వెళ్లింది. పిడుగు తీవ్రతకు చెట్టు క్రింది భాగంలో తోలు వలచినట్లుగా ఆనవాళ్ళు ఏర్పడి, చెట్టు క్రింద ఉన్న లావుపాటి అరుగు బండలు తునాతున కలయ్యాయి. సమీపంలో ఉన్న విద్యుత్తు తీగలు పిడుగుపాటుకు కాలిపోగా, ట్యూబ్ లైట్ పగిలిపోయింది. చెట్టు సమీపంలో టీ బంకులో నిద్రిస్తున్న లక్ష్మీఓబులేసు, నాయబ్ రసూల్ అను వ్యక్తులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటనతో ఉలిక్కిపడిన గ్రామస్తులు పిడుగు ఎక్కడ పడిందో అర్థంకాలేదు. తెల్లవారిన తరువాత గ్రామస్తులు తండోపతండాలుగా సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను తెలుసుకున్నారు.

యువత స్వయంకృషితో ఎదగాలి

విశాలాంధ్ర – నంద్యాల : ఇరానీ డ్యూడ్ స్నాక్ బాక్స్ సినిమా ఇరానీ చాయ్‌ను నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించారు. పట్టణం చిన్న చెరువు కట్ట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ డ్యూడ్ ఇరానీ చాయ్ హెూటల్‌ను ఫిరోజ్ ప్రారంభించారు. శివరామన్న, భవనాశి వాసు, హెూటల్ యజమాని శేఖర్, దూమావత్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకోవడం హర్షనీయమని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాలకు ఆశించకుండా తమ స్వశక్తిపై ఇటువంటి వ్యాపారాలు చేసుకోవడం వల్ల పది మందికి ఉపాధి కల్పించే వారవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు టిడిపి ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య, మౌలానా అబ్దుల్ సలాం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సుడిగాలి పర్యటన చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

విశాలాంధ్ర –కర్నూలు సిటీ : కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఢిల్లీలో సుడిగాలి పర్యటన చేశారు.. కన్స్యూమర్ ఫోరమ్ మరియు ఫుడ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎం.పి అనంతరం పలువురు కేంద్ర మంత్రులను కలిసి జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరారు. మొదటగా కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్ సుఖ్ మండవియాను కలిసిన ఎంపీ నాగరాజు కర్నూలు స్టేడియంలో నెలకొన్న సమస్యల పై వినతి పత్రం సమర్పించారు. ఆ తరువాత కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని

కలిసి కర్నూలు, విజయవాడ మధ్య విమానం నడిపిలే చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కేంద్ర వినియోగదారులు, వ్యవహారాలు, ఆహారం ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లద్ జ్యోషి తో పాటు కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసి జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల లో కర్నూలు జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాన్నారు. ఇక జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని పలువురు కేంద్ర మంత్రులను కలవడం జరిగిందని ఆయన తెలిపారు.

తరుణ్, శ్రియా శరణ్ సందడి చేసిన జీ తెలుగు కుటుంబం

విశాలాంధ్ర – కర్నూలు : తెలుగు ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించే ఛానల్ జీ తెలుగు. నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికిగానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ను ఘనంగా నిర్వహించింది. టాలీవుడ్ ప్రముఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారం కాగా, రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ శనివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. అలరించే ప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది.

ఘనంగా నివాళులు..

విశాలాంధ్ర –ఉయ్యాలవాడ: శ్రీకృష్ణదేవరాయల 426వ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రమైన ఉయ్యాలవాడ కమతం బజార్లో ఉన్న విగ్రహానికి గురువారం పూలమాలు వేసి బలిజ సంఘం సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అధ్యక్షుడు ఆకుల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల పాలన ఎన్నటికీ ఆదర్శనమని, ఆయన పాలనను నేటి పాలకులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కొనియాడారు. కార్యక్రమంలో కోశాధికారి అర్జీగారి నరసింహులు, కమతం చిన్న రాముడు, ఆకుల చిన్నవెంకటసుబ్బయ్య, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యూ రిజిస్ట్రార్‌గా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర – కర్నూల్ ఎడ్యుకేషన్ : రాయల సీమ విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ బోయ విజయ్ కుమార్ నాయుడు గురువారం వర్సిటీలో బాధ్యతలు స్వీకరించారు. కడప యోగివేమన విశ్వవిద్యాలయంలోని మెటీరియల్ సైన్స్, నానోటెక్నాలజీ విభాగంలో డాక్టర్ విజయ్ కుమార్ నాయుడు అసోసియేట్ ప్రొఫెసరుగా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ విజయ్ కుమార్ నాయుడును రాయలసీమ వర్సిటీ రిజిస్ట్రార్ నియమిస్తూ విసి ఆచార్య ఎన్‌టికె నాయక్ జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు, తనమీద నమ్మకంతో రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్రప్రభుత్వానికి, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులకు, విశ్వవిద్యాలయ అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లావాసిగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో విద్యాభివృద్ధికి కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నూతన రిజిస్ట్రార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వర్సిటీలోని వివిధ విభాగాల ఆచార్యులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగు బుక్అఫ్ రికార్డ్స్‌లో చోటు

విశాలాంధ్ర – చాగలమర్రి: మండలంలోని పెద్దబోధనం జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతికి చెందిన విద్యార్థి యశ్వంత్ పుస్తక సమీక్షా పోటీల్లో తెలుగు బుక్అవ్ రికార్డ్స్ చోటు దక్కించుకున్నాడని పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని మారంరెడ్డి నాగేశ్వరమ్మ తెలియజేశారు. ఖమ్మంకు చెందిన పురిమళ్ల ఫౌండేషన్, అక్షరాలతోవ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పురిమళ్ల ఫౌండేషన్ 6వ వార్షికోత్సవ సందర్భంగా జాతీయ స్థాయిల్లో నిర్వహించిన పుస్తక సమీక్షలో విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. తెలుగు ఉపాధ్యాయిని మారంరెడ్డి నాగేశ్వరమ్మ ప్రోత్సాహంతో విద్యార్థి యశ్వంత్ 'నీతికథలు" అనే పుస్తకంపై సమీక్ష రాసి ప్రతిభ చూపడంతో సమీక్ష సమాహారం పుస్తకంలోనే గాక, తెలుగు బుక్ఆఫ్రికార్డ్స్ చోటు దక్కించుకుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, తెలుగు ఉపాధ్యాయినిని ప్రధానోపాధ్యాయులు కాత్యాయిని, సిబ్బంది కలసి అభినందించారు.

అవినీతి, అక్రమాలను బహిర్గతం చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : బుగ్గ రామేశ్వర దేవస్థాన ఈవో ప్రసాద్ రూ.1 కోటి 30 లక్షలు దేవుని సొమ్ము స్వాహా చేయాలనే ఆరోపణలపై చేపట్టిన విచారణ అంశాలను బహిర్గతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం , జిల్లా సమితి సభ్యులు మహేష్, శ్రీనివాసులు, సిపిఐ ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్, డిమాండ్ చేశారు. గురువారం ఈఓ అక్రమాలను బహిర్గతం చేయాలని కోరుతూ డిప్యూటి కమీషనర్‌కు వారు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్ లు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలోని శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన డబ్బులు రూ.1 కోటి 30 లక్షలను ఈవో ప్రసాద్ దేవాదాయ శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా సొంత అకౌంట్ మళ్లించాడని ఆరోపణలు ఉన్నాయన్నారు. దేవస్థానం భూముల్లో గ్రీన్ కో విద్యుత్ టవర్ లైన్, తీగలు వెళితే గ్రీన్ కో యాజవ న్యాం నుండి దాదాపు రూ.12 లక్షల డబ్బులు తీసుకొని సొంతంగా వాడుకున్నాడని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ నెల 9న దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపించారని, విచారణకు సంబంధించిన విషయాలు బహిర్గతం చేయక పోవడంతో దేవస్థాన ఈవో అవినీతి అక్రమాల పైన విచారణ చేసిన అధికారులు కుమ్మకు అయ్యారని కాల్వ బుగ్గలో ప్రజలు అనుమానిస్తున్నార న్నారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, ఈవో ప్రసాద్ పైన క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయడంతో పాటు తన స్వాహా చేసిన మొత్తం డబ్బును రికవరీ చేయాలన్నారు. లేనిపక్షంలో సీపీఐ నాయకత్వంలో ఓర్వకల్లు మండలంలోని ప్రజలను కలుపుకొని ఈవో అవినీతి అక్రమాల పైన విచారణ జరిపించి చర్యలు తీసుకునేంతవరకు ఉద్యమిస్తా మని వారు హెచ్చరించారు.